తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | నిజామాబాద్-కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
07 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# గంగమ్మ ఒడి చేరిన గణనాథులు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 (జనం సాక్షి)** తెలంగాణలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన వినాయక శోభాయాత్ర జరుగుతుంది. నవరాత్రులు వివిధ రకాల పూజలందుకున్న గణనాథులను పదవ రోజు శోభాయాత్రను ప్రారంభించి 11వ రోజు నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తారు. నిమజ్జన కార్యక్రమం రోజు జిల్లా నలుమూలల నుండి అనేకమంది భక్తు లు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకొని శోభయాత్ర తిలకిస్తారు. అంతేకాకుండా కామారెడ్డిలో ప్రతిష్టించే వివిధ రకాల వినాయకులను వివిద రకాల అలంకరణలతో అందమైన మండపాలను ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండపం నిర్వాహకులు, అన్నదామ కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని మహా ప్రసాదంగా స్వీకరిస్తారు. నిమజ్జనం రోజు వచ్చి పోయే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేకమైన మంచినీటి వసతిని ఏర్పాటు చేస్తారు. మహిళల కోసం ప్రత్యేకమైన టాయిలెట్లు ఏర్పాటు చేస్తారు. నిమజ్జన శోభాయాత్రను నిర్విరామంగా రెండు రోజులపాటు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు జిల్లా ఎస్పీ, ఆధ్వర్యంలో, ఏ ఎస్ పి చైతన్య రెడ్డి పర్యవేక్షణలో డిఎస్పీలు, సిఐలు,, పోలీసు బలగాలను మొహరింపజేసి అనుక్షణం పర్యవేక్షిస్తారు. నిమజ్జనం నిర్వహించే చోట భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా108 వాహన సిబ్బందిని వైద్య బృందాన్ని ప్రత్యేక సేవలు అందించడానికి నియమిస్తారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని అన్ని చెరువులు నిండుకుండలా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కార్యాలయాల్లో ప్రత్యేకమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తారు. అంతేకాకుండా ప్రధాన కూడళ్లలో బారి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి డీఎస్పీల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తారు. కామారెడ్డి లో ప్రతిసారి 300 కుపైగా వివిధ రకాల వినాయకుల ప్రతిమలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మొత్తానికి జిల్లా యంత్రాంగం సమిష్టి కృషితో నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించడానికి శాయశక్తులా కృషి చేస్తారు. జిల్లాలో జరిగే పరిస్థితిని ఎప్పటికప్పుడు కలెక్టర్ అసీస్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సమీక్షిస్తారు. శోభాయాత్ర ముగింపు వరకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో తమ సిబ్బందిని నిమజ్జనం నిర్వహించే చోటకార్యక్రమ ఏర్పాట్లలో సేవలు అందించేందుకు నియమిస్తారు. ఈ సంవత్సరం నిర్వహించిన శోభా యాత్ర చదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగియటంతో జిల్లా యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు.





## వినాయక నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన కలెక్టర్

- ఆర్మూర్, ఉమ్మెడ, యంచ గోదావరి వద్ద నిమజ్జనం తీరుతెన్నుల పరిశీలన
- ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- నిజామాబాద్ సార్వజనిక్ గణేష్ మండలి వద్ద ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీపీ పూజలు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 06 (జనం సాక్షి) :**
వినాయక నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆయా ప్రాంతాలను సందర్శిస్తూ,క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను స్వయంగా మిగతా 5లో

## రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం..

- నాకెంత వాటా ఇస్తావు అంటున్న ఎమ్మెల్యే ..
- ఆర్ఎఫ్సీఎల్ లో ఎమ్మెల్యే దగ్గరుండి మరమ్మతులు చేపించాలి..
- ప్రతిపక్ష పార్టీలకు మాత్రమేనా నిబంధనలు..
- ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడమైన మీ పని..
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆరోపించారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా కొరతతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే స్థానిక ఎమ్మెల్యే కాంట్రాక్టర్ ను నాకెంత వాటా ఇస్తావు అనడం ఒక పేపర్, టీవీ చానల్ లో చూశానని, యూరియా కొరత తీర్చాల్సిన ఎమ్మెల్యే ఈ విధంగా నాకేంటి అనడం ఆయన అవివేకానికే నిదర్శనం అన్నారు. రైతులు చనిపోయిన నాకు అనవసరం.. నాకు కావాల్సిన వాటా నాకు ఇవ్వాల్సిందే అంటూ బెదిరింపులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రామగుండంలో అరాచకపాలన సాగుతుందని, ఇసుక, మట్టి, బూడిద దందాలు నడుస్తున్నాయని, అడ్డు చెప్పిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. గతంలో ఆర్ఎఫ్సిఎల్ లో ఉద్యోగాల విషయంలో మోసపోయిన వారికి ఎంతమందికి డబ్బులు ఇప్పించారని, లేక లోపాయికారి ఒప్పందం ఏమైనా జరిగిందా మిగతా 5లో

# ఎంపీటీసీ జెడ్పిటిసి ముసాయిదా ఓటర్ లిస్టు పోలింగ్ స్టేషన్ల ప్రదర్శన : ఎంపీడీవో దివ్య దర్శన్ రావు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 06(జనంసాక్షి)** : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు,షెడ్యూల్ మేరకు ,ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ లిస్టు,ముసాయిదా పోలింగ్ స్టేషన్ల వివరాలు మండల పరిషత్ కార్యాలయం తో పాటు, గ్రామ పంచాయతీ కార్యదయలలో ప్రదర్శించడం జరిగిందని ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలిపారు. ఇట్టి ముసాయిదా ఓటర్ లిస్ట్ ప్రకారము సుల్తానాబాద్ మండలంలో మొత్తము ఒక జడ్పిటిసి, 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 13 ఎంపీటీసీ స్థానాల్లో పురుషుల జనాభా,19227లు, స్త్రీల జనాభా 19973 మొత్తము 39,200 మంది ఓటర్లున్నారన్నారు. అంతేకాకుండా,13 ఎంపీటీసీ స్థానాలలో మొత్తము 74 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నామని తెలిపారు. ఎంపీటీసీల వారిగా ఓటర్ల వివరాలు ఇందులో జతపరచినట్లు ఎంపీడీవో దివ్యదర్శనరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జోనల్ స్థాయికి క్రీడా పోటీలకు ఎంపికైన వివేకానంద పాఠశాల విద్యార్థులు




**సుల్తానాబాద్,సెప్టెంబర్ 06(జనంసాక్షి)** : ఎస్ జి ఎఫ్,మండల స్థాయిలో జరిగిన, ఖో ఖో, కబడ్డి, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రీడాపోటీలో ఉత్తమ ప్రదర్శన కనబర్చి జోనల్ స్థాయిలో జరిగే క్రీడా పోటీలో పాల్గొనే సుల్తానాబాద్ మండల జట్లకు వివేకానంద పాఠశాల విద్యార్థులు హర్షతేజ మనోజ్ కుమార్ సాహితీ గౌతమ్ లు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల వివేకానంద విద్యా సంస్థల చైర్మెన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్ డైరెక్టర్ భూసారపు రవీందర్ డైరక్టర్ ఉమారాణి పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్ వైస్ ప్రిన్సిపాల్ రజిత వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.కె,ఇక్బాల్ ,అధ్యాపకబృందం హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న కాసర్ల మధుసూదన్ రెడ్డి




**సుల్తానాబాద్,సెప్టెంబర్ 06(జనంసాక్షి)** : సుల్తానాబాద్ పట్టణం స్వప్న కాలనీకి చెందిన ప్రైవేట్ సీనియర్ ఉపాధ్యాయులు కాసర్ల మధుసూదన్ రెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేసి, ఘనంగా శాలువతో సత్కరించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో గురు స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కాసర్ల మధుసూదన్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న ఉపాధ్యాయ సేవలను గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా మధుస ూదన్ రెడ్డి సేవలను, వారి వాక్చాతుర్యాన్ని అభినందించారు. కాగా మధుసూదన్ రెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కడం పట్ల మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థిని, విద్యార్థులు హర్షాతిరేకలు వ్యక్తం చేస్తున్నారు.

## అవోపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



సుల్తానాబాద్,సెప్టెంబర్ 06(జనంసాక్షి) : పట్టణంలోని మాజీ ఎంపిటిసి సభ్యులు పెద్దపల్లి ఆవోపా జిల్లా సెక్రెటరీ పల్లా సురేష్ నివాసంలో శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు గట్టు కిరణ్ కుమార్ కేజీవీబీ, విద్యదంపతులను, మాడిశెట్టి ఆశాలత శ్రీనివాస్ దంపతులను, సముద్రాల ప్రవీణ్ కుమార్ లకు శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించారు. అవోపా సుల్తానాబాద్ అధ్యక్షులు కొమురవెల్లి కాశీపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆవోప రాష్ట్ర నాయకులు అల్లెంకి లింగమూర్తి ,అవోపా సుల్తానాబాద్ సెక్రటరీ రామి డి రవీందర్ , క్యాషియర్ కొమురవెల్లి శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘ మాజీ అధ్యక్షురాలు వల్ల అపర్ణ పలువురు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్.ఎఫ్.సి.యల్ టౌన్షిప్ నందుగల శ్రీ చైతన్య పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాక్రష్ణన్ జయంతిని పురస్కరించుకొని స్వయం పరిపాలనా దినోత్సవం' వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక పాత్ర వేషధారణలో స్వయంగా విద్యార్థులకు బోధనా తరగతులు నిర్వహించటం జరిగింది. అనంతరం సమావేశ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు విద్యార్థులను తీర్చిదిద్దటంలో ఎటువంటి కష్టాలను ఎదుర్కోని పిల్లలను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా వారి జీవితాలను త్యాగం చేస్తున్నారని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రవిగారు కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులు మొక్కల లాంటివారిని ఆ మొక్కలను మహావృక్షలుగా ఎదిగేందుకు కృషిచేసే తోటమాలులే ఉపాధ్యాయులని, పాఠశాలలు కర్మాగారాలని, దేశ భవిష్యతను గొప్ప తీర్చిదిద్దేందుకు కావాల్సిన వ్యక్తులను తయారుచేసే సంస్థలని, పాఠశాల విద్యార్థులకు రెండవ గ్రహము అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ రమేష్', 'సి' బ్యాచ్ బాధ్యులు ప్రశాంతి, ప్రైమరీ బాధ్యులు సౌజన్య, వనజ, అధ్యాపకం బృందం. విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేశారు. ఉపాధ్యాయులు సమాజానికి జ్ఞానాన్ని పంచే మార్గదర్శకులు అని వారు విద్యార్థులకు కేవలం విద్యనే కాకుండా, నైతి క విలువలు, మంచి అలవాట్లు, జీవితాదర్శాలను నేర్పుతారనీ, వారి ప్రేమ, ఓర్పు, స్ఫూర్తి ద్వారా విద్యార్థుల జీవితాలు రూపుదిద్దు కుంటాయి అని ఉపాధ్యాయునిగా ఉండటం ఒక గొప్ప బాధ్యత, ఇది సమాజానికి చాలా ముఖ్యమైనది అని ఈ రోజు ప్రిన్సిపాల్ గా బాధ్యత నిర్వహించిన దేవ కార్తీక్ అన్నాడు..విద్యార్థులు ఉపాధ్యాలుగా తమ బాధ్యతలు నిర్వర్తించారు.

# పుట్నూర్..తక్కళ్లపల్లి యువకులను వేధింపులకు గురి చేస్తున్న బసంత్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి :**పాలకుర్తి మండలం బసంత్ నగర్పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వ హిస్తున్న స్వామి వేధింపులు శృతిమించాయని కార్మిక నాయకుడు, బిఅర్ఎస్ నేత కౌశిక హరి జాతీయ ఎస్సీ ఎస్టీ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ కు శనివారం పిర్యాదు చేశారు. ఇటీవల ఎస్సై స్వామి పాలకుర్తి మండలంలోని పుట్నూరుకు గ్రామానికి చెందిన మంచినీళ్ల రాకేష్ అనే దళిత యువకుడు, డీజే నిర్వాకుడిని బైండోవర్ పేరుతో పిలిచి ఇష్టం ఉన్నట్టు చితకబాది నాన బూతులు తిడుతు దుషించడం జరిగిందని కౌశిక హరీ మీడియా కు తెలిపారు. గత నెలలో తక్కల్లపల్లి గ్రామానికి చెందిన సంతపూరి వెంకటేష్ అనే మరో యువకున్ని బంగారం దొంగతనం కేసులో అనుమానితులుగా తీసుకెళ్లి తాను దొంగతనం చేశావని నేరం ఒప్పుకోవలని బెదిరించడం జరిగిందన్నారు. కాగా వెంకటేష్ తాను మహారాష్ట్ర లో డ్యూటీకి వెళ్లొచ్చిన అని చెప్పిన కూడా సీసీ కెమెరాలో ఆధారాలు ఉన్నప్పటికీ కూడా తాను దొంగతనం చేయలేదని ఎంత చెప్పినా కూడా వినకుండా ఇంట్రాగేషన్ పేరుతో బట్టలు విప్పి అనేక బూతులు తిట్టి అవమాన పరిచాడని హరి పేర్కొన్నారు. అనంతరం దొంగతనం చేసింది వేరే వ్యక్తి అని తేలిందన్నారు. కేవలం దళితుడు అనే నెపంతోనే దొంగతనం నేరం మోపి నేరాన్ని అంగీకరించాలని బెదిరించడం అమానుషమని అన్నారు. బసంతనగర్ ఎస్సై స్వామి అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ప్రజలను దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అయన ఆరోపించారు. అందుకే ఎన్టీపీసి గెస్ట్ హౌస్ లో ఎస్సీ ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ను బాధితులతో కలిసి వినతి పత్రం అందజేశామన్నారు. బసంత్ నగర్ ఎస్సై పై తగిన చర్యలు తీసుకోవాలని కౌసిక హరి కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా సెంటనరీ కాలనీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామం లోని ప్రగతి విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడ ుతూ.. టీచర్ అంటే కేవలం బోధించే వ్యక్తి కాదు. వారు జ్ఞానం పంచేవారు, విలువలు నేర్పేవారు, సమాజానికి మంచి పౌరులను తయారు చేసే శిల్పులు. ఒక గురువు చేతిలో విద్యార్థి భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. మనందరం జీవితం లో ఏ స్థాయిలో ఉన్నా, దానికి మూలం మన గురువులు. వారు క్రమశిక్షణ, కృషి, నీతి మార్గం చూపించారు. ఈ సందర్భం లో లయన్స్ క్లబ్ తరపున మన గురువులందరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల కరెస్పాండెంట్, క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి,క్లబ్ డైరెక్టర్ , టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ప్రగతి స్కూల్ డైరెక్టర్ మిరియాల నాగరాజకుమారి, లక్ష్మా రెడ్డి, ప్రిన్సిపల్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టును విడుదల చేసిన ఎంపీడీవో

**ముస్తాబాద్ సెప్టెంబర్ 6 ( జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి లచ్చులు రాష్ట్ర ఎన్నికల అథారిటీ హైదరాబాద్ ఆ దేశాల మేరకు ఎంపీటీసీ, జడ్పిటిసి, ఓటర్ జాబితా విడుదల చేయడం జరిగింది, ఈనెల 8 వ తేదీన మండలంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షతతో ప్రధాన కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఓటర్ లిస్టులో చేర్పు మార్పులు గాని ఉంటే సరి చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో 22 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓ పాల్గొనారు

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండలంలోని గద్దలపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి ఓదమ్మకి 1.00 లక్షలు ఎల్ఓసి మం జూరు చేసి ఇప్పించారు. ఓదమ్మ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1.00 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకుడు వారికి ఎల్ఓసి మం జూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలుతెలియజేశారు.



## పారమిత హెరిటేజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి గురుబ్రహ్మ పురస్కారం




**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** స్థానిక నగరంలోని పద్మ నగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పరంకుశం గోపికృష్ణ కి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరిం చుకొని గురుబ్రహ్మ పురస్కారాన్ని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ మాజీ ఐ.ఏ.ఎస్ జయప్రకాష్ నారాయణ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు తెలిపారు. శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో రాష్ట్రస్థాయిలో మూడు ప్రథమ ర్యాంకులు, రెండు ద్వితీయ ర్యాంకులు, ఒక తృతీయ స్థానం, మరొక నాలుగవ స్థానం విద్యార్థులు సాధించినందుకు గాను, విద్యారంగానికి విశేష కృషి చేస్తున్నందుకుగాను శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు ఈ పురస్కారాన్ని ప్రదానం చేయడం జరిగింది. ఈ పురస్కా రాన్ని అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన,అనుకర్ రావు, రష్మిత, టి. యస్. వి రమణ, వినోద్ రావు,వి.యుయం.ప్రసాద్, హనుమంతరావు, కో-ఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉద్యోగులు క్రీడల్లో భాగస్వాములు కావాలి

### ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** సింగరేణి ఉద్యోగులు క్రీడల్లో భాగస్వా ములు కావాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య సూచించారు. శనివారం వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ డిపార్టుమెంటు వాలీబాల్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరిక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తితోపాటు కార్మికుల సంక్షేమంలో భాగంగా ప్రతియేటా సంస్థ ఉద్యోగులకు వార్షిక క్రీడలను వివిధ స్థాయిల్లో నిర్వహిస్తూ ఉద్యోగులను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు చేపడుతుందన్నారు. ఆనంతరం వాలీబాల్ పోటీలను టాస్‌వేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, డీజీఎం(ప) అరవింద్ రావు, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, సీనియర్ పీఓ ఎస్. సాధన్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నరేందర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం పరిధిలోని పిల్లిపల్లె గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చెయ్ ఫ్రాక్చర్ కాగా.. చికిత్స అనంతరం ఇంటికి రాగా శనివారం కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరామర్శించి యో గక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ, ఇనగంటి రామారావు, కిషన్ రెడ్డి, అంబీరు శ్రీనివాస్, అబ్దుల్ రఫిక్, దాసరి గట్టయ్య, ఎండి.ముస్తాక్, సయ్యద్ ఇక్బాల్, శవ శంకర్, ఇనగంటి ప్రభాకర్ రావు,మల్యాల మహేష్, నర్సాగౌడ్, చాట్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్‌లో టీచర్స్ -డే వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :** పట్టణంలో శ్రీ ఆపిల్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం టీచర్స్ డే వేడుకలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కా న్సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరయ్యారు. ఉపాధ్యా యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ గాలి సునీత, వైస్ ప్రిన్సిపాల్ అరుణ, అకాడమీ ప్రిన్సిపల్ ఫర్జానా, టీచర్స్ సుస్మిత, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి, సీనియర్ పిఈటి ఎం సురేష్ కుమార్ , పాఠశాల నిర్వాహ కులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రిన్సిపాల్ గాలి సుని తను మనాలి ఠాగూర్ సన్మానించారు.

## స్వంతింటి కల సాధించడమే సీఐటీయూ లక్ష్యం

### సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజా రెడ్డి




**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** సింగరేణి కార్మికుల స్వంతింటి కల నేరవేర్చడమే లక్ష్యంగా సీఐటీయూ పని చేస్తోందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజా రెడ్డి అన్నారు. శనివారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను సొంతింటి పథకం, అలవెన్స్‌లపై, ఇన్‌కంటాక్స్, మారుపేర్లు తదితర సమస్యలను పరిష్కారస్తామని హామీ ఇచ్చారని కానీ రెండు సంవత్సరాలు గడిచినా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఇప్పటి వరకు ఏ సమస్యను పరిష్కరించలేదన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 11,12 తేదిల్లో సొంతిల్లు కావాలా, క్వార్టర్ కావాలా అనే డిమాండ్‌పై అన్ని గనుల్లో, ప్రాజెక్టు, డిపార్టుమెంటులో నిర్వహించే బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమంలో కార్మికులందరు పాల్గొనాలని సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం లాభాలు ప్రకటించి 35శాతం వాటా కార్మికులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం 42వేల కోట్ల బకాయిలను యాజమాన్యం తిరిగి రాబట్టాలన్నారు. అధికారులకు చెల్లిస్తున్నట్లు అలవెన్స్‌లపై ఇన్‌కంటాక్స్ కార్మికులకు కూడా చెల్లించాలని, క్లరికల్ పరీక్ష కోసం నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటి వరకు పరీక్ష నిర్వహించలేదని వెంటనే నిర్వహించాలని యజమాన్యాన్ని కోరారు. ఈపీ ఆపరేటర్లకు ఖాళీలతో సంబంధం లేకుండా టైం టూ టైం ప్రమోషన్స్ కల్పించాన్నారు. క్వార్టర్లు అలాట్‌మెంటులో పైరవీలకు తావులేకుండా కౌన్సిలింగ్ ద్వారనే కేటాయించాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా గతం కంటే ఎక్కువ అమౌంట్ పెంచి ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలన్నారు. ఈ నెల 15న అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత సమస్యలన్నింటిని డైరెక్టర్ల దృష్టి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, సోమారపు వెంకన్న, వినయ్, గద్దల నర్సింహ, శివకుమార్, బీస రాంప్రసాద్, తిరుపతి, ప్రేమ్‌కుమార్, రాజశేఖర్, రాజయ్య, ఎల్ల స్వామిలు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మంథని, (జనంసాక్షి) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్త నిర్ణయం మేరకు పేద ప్రజల నిత్యవసర వస్తువులపై, ఆటోమొబైల్ రంగంలోని వస్తువులపై గణనీయమైన రీతిలో జిఎస్టి తగ్గించారు. ఇది చరిత్రలో గొప్ప మైలురాయిగా నిలుస్తుందని నరేంద్ర మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ మంథని పట్టణం నాయకులు పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల ఎలక్షన్స్ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ.. ప్రతి సామాన్యుడికి నిత్యవసర వస్తువుల ధరలు భారంగా మారకుండా జిఎస్టిని తగ్గించి మధ్యతరగతి ప్రజానీకానికి చేరువయ్యేలాగా నిత్యవసర వస్తువులపై12 శాతం ఉన్న జీఎస్టీ ని 5 శాతంగా, ఆటోమొబైల్ రంగంలో 28 శాతంగా ఉన్న జీఎస్టీ ని 18 శాతం తీసుకు రావడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్క భారతీయుడు హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరి చేస్తూ వీటిపై ఉన్న జీఎస్టీ ని పూర్తిగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం బిజెపి పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్రప్రసాద్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజుశ్రీనివాస్ అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ సీనియర్ నాయకులు నారమల్లకృష్ణ బూడిద తిరుపతి పట్టణ ప్రధాన కార్యదర్శులు సామల అశోక్ , ఎడ్ల సాగర్ పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి లక్ష్మణ్ మండల అధ్యక్షుడు రేపాక శంకర్ పట్టణ కార్యదర్శి వేల్పుల సత్యం నాయకులు ఈసంపల్లి కొమరయ్య గుడ్ల గురువేష్ మియాపురం ప్రభాకర్, తాటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఫోక్సో చట్టంపై కేజీబీవీ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం



**గంభీరావుపేట సెప్టెంబర్ 6(జనం సాక్షి):** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ఫోక్సో చట్టం మరియు హక్కుల పైన శిశు సంక్షేమ శాఖ సిబ్బంది కేసు వర్కర్ సాయిరాం శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాయిరాం పాఠ శాల విద్యార్థులకు ఫోక్సో చట్టం మరియు హక్కులపై సవివరంగా అవగాహన కల్పించారు దీంతో పాటు అత్యవసర సమయంలో ఏదైనా ఏదైనా అవసరం పడితే 1098కు కాల్ చేయాలని సూచించారు. ఇందులో భాగంగా సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, కేసువర్కర్ సాయిరాం, కేజీబీవీ పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు

**పిట్లం సెప్టెంబర్ 06(జనం సాక్షి)** పిట్లం మండల కేంద్రంలోని విద్యాధర్ కాలనీలో గత వారం రోజుల క్రిందట కురిసిన వర్షాలకు కాలనీలో రోడ్డు చాలా గుంతల మయంగా మారింది. రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మొరం వేయించినట్లు ఈవో బలరాం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశ్యుద్ధం లోపించకుండా చర్యలు చేపడుతున్నామని ఎప్పటికప్పుడు మురికి కాలువలు పరిశుభ్రం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ సీనియర్‌నాయకులు ఇమ్రోజ్, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు

## బహ్రెయిన్‌లో వినాయక నిమజ్జనం మహోత్సవం

**ముస్తాబాద్ సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** బహ్రెయిన్ అరబ్ దేశంలో తెలంగాణ తెలుగు వీరులు వినాయక నిమజ్జనం వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు మండలి సభ్యులు ప్రతిరోజూ వినాయకుడికి ప్రత్యేక పూజలు, తెలుగు పాటలు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బొందుగుల అభిలాష్ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట రూ.57,000 వరకు చేరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తుల ఉత్సాహం, విశ్వాసం ప్రతిబింబించిన ఈ వేలం పాటకు విశేష స్పందన లభించింది. నిమజ్జనం వేడుకల్లో మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకం



**సదాశివ నగర్ సెప్టెంబర్ 6 (జనం సాక్షి)** యువకులకు చదువుతోపాటు సంస్కారం నేర్పి దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తున్నారని ఆర్య క్షత్రియ సంఘం నాయకులు అన్నారు .సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా శుక్రవారం రాత్రి ఆరె క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. జిల్లా కేంద్రంలోని సాందీపని కళాశాలలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో 60 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు యువతి యువకులు సన్మార్గంలో నడిచే విధంగా పనిచేయాలని సూచించారు. ఉపాధ్యాయుడు జాతి నిర్మాణంలో భాగమే అన్నారు. ఒక ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్ ఇంజనీర్ తో పాటు పలు ఉద్యోగ అవకాశాలు కల్పించేది ఉపాధ్యాయులైన అన్నారు. ఆర్య క్షత్రియులు ముందు ఉండాలని అందుకే సమాజంలో ఉపాధ్యాయుని గౌరవించాలని ఉద్దేశంతోనే ఆరె క్షత్రియ సంఘం తరఫున మన కులస్తులైన ఉపాధ్యాయులకు ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతంగల్ కిషన్ రావు, తానాజీ రావు, పడిగెల రాజేశ్వరరావు, వజీర్ శివాజీ రావు, ఆనంద్ రావు, ఎంఈఓ ఆనంద్ రావు, పదవి విరమణ పొందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆనందరావు, ఆరే క్షత్రియ సంఘం అశోక్ నగర్ అధ్యక్షుడు కిషన్ రావు, సుధాకర్ రావు ,సన్మాన గ్రహీతలు మనోహర్ రావు, జస్వంత్ రావు, సుధాకర్ రావు తో పాటు 60 మంది ఉపాధ్యాయులు ఆర్య క్షత్రియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన పంచాయతీ రాజ్ రోడ్లు



**మేడిపల్లి,సెప్టెంబర్06(జనంసాక్షి):** భీమారం నుంచి కాచారం ,వెంకట్రావుపేట్ , జగిత్యాల్‌వెళ్లే దారులుగుంతలుగా ఏర్పడి , రోడ్డు ఉపరితలం దెబ్బతిని, లోతైన గుంతలు ఏర్పడ్డాయి రోడ్లు. దీనివల్ల వాహనదారులు ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, ప్రమాదాలు జరిగే ఎక్కువగా అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో గుంతలలో నీరు చేరి, పంచాయతీరాజ్ రోడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుంది. జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గం వ్యవసాయ పనుల సమయం కావడం వలన అటుగా వెళ్లే ట్రాక్టర్‌లారీలు రోడ్డు వెంబడి వెళ్లాలనుకున్న ఇబ్బందిగా ఉంది అంటూ స్థానిక రైతులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయం అయితే వాహనదారులు ఈ గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లు స్పందించి రోడ్ల కు నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బంజారా భవన నిర్మాణానికి వినతి పత్రం



**నిజాంసాగర్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి)**నిజంసాగర్ మండల కేంద్రంలో బంజారా భవన నిర్మాణాన నికి నిధుల మంజూరు కై ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావుకు వినతి పత్రం అందించినట్లు ఆల్ ఇండియా బంజారా సంఘం నిజాంసాగర్ మండల అధ్యక్షుడు నారాయణ తెలిపారు . శనివారం నాడు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావును మర్యాదపూర్వకంగా కలిసి భవన నిర్మాణానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్లం ఏఎంసి చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ఆల్ ఇండియా బంజారా సంఘం సభ్యులు మేనా సింగ్, ప్రకాష్,రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలను సన్మానించిన విద్యార్థులు

**ముస్తాబాద్ సెప్టెంబరు 6 ( జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం నామాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు తీసుకున్న ఓరగంటి పద్మ. కలెక్టర్ చేతుల మీదికి అవార్డు తీసుకున్న సందర్భంగా నామ పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఘనంగా సన్మానించారు

# జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన




**బోధన్, సెప్టెంబర్ 6 ( జనంసాక్షి ) :** మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, డిహెచ్‌ఈడబ్ల్యూ జిల్లా మహిళా సాధికారత కేంద్ర కింద 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం%శ్రీ% సెప్టెంబర్ 2 నుండి సెప్టెంబర్ 12 వరకు జిల్లాలో నిర్వహించనుండగా కార్యక్రమంలో భాగంగా శనివారం బోధన్ ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల శక్కర్ నగర్ విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి హెచ్ ఈ డబ్ల్యు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ, బేటీ బచావో బేటీ చదావో, పీసి పిఎన్ డిటి, ఎంటీపీ చట్టాలపై లింగ నివక్షత పైన జనన సమయంలో లింగ నిష్పత్తి సమీక్ష అంశాల పైన అదేవిధంగా బాలికలకు మహిళలకు న్యాయ సహాయం లీగలేడు క్లినిక్ ఏర్పాట్ల గురించి, వివిధ చట్టాల గురించి వివరించడం జరిగింది. అనంతరం పారా లీగల్ వాలంటరీ పద్మ సింగ్ మాట్లాడుతూ, మహిళా సాధికారత, న్యాయ అవగాహన, ఆరోగ్యం, మరియు లింగ సమానత్వంపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా మాట్లాడుతూ, మహి ళా కేంద్రిత పథకాలు మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండా లని పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు హన్నా గ్రేస్, పారా లీగల్ వాలంటరీ పద్మ సింగ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, పాఠశాల ఉపాధ్యాయునీలు, అంగన్వాడీ టీచర్స్ విద్యా ర్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో శ్రీ భాషిత పాఠశాల ప్రతిభకు ఎస్ఓఎఫ్ ప్రశంస



**ఆర్మూర్, సెప్టెంబర్ 6(జనం సాక్షి):**న్యూఢిల్లీ లోని సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించబడుతున్న జాతీయ స్థాయి ఒలింపి యాడ్ పోటీలలో విశేష ఫలితాలు సాధించినందుకు శ్రీ భాషిత పాఠశాలకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ పత్రాన్ని పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ కి అందజేశారు.విద్యార్థులను ఇంగ్లీష్, మ్యాస్,సైన్స్,తదితర విషయాలలో ఒలింపియాడ్ పరీక్షలలో పాల్గొనేటట్లు ప్రోత్సహించడం,వారిని పోటీ పరీక్షలకు సంసిద్ధం చేయడంలో చూపిన కృషిని ఎస్ఓఎఫ్ సంస్థ అభినందించింది.శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం పాఠశాల గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ అన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ,ప్రిన్సిపా ల్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా మానాల ఉపాధ్యాయుడు



**రుద్రంగి సెప్టెంబర్ 6 (జనం సాక్షి)**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా రుద్రంగి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మానాల కు చెందిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బొగ్గారపు నవీన్ ఎంపిక అయినట్లుగా మండల విద్యాధికారి రామకృష్ణ తెలిపారు. వీరిని శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ , కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా విద్యాశాఖాధికారి వినోద్ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఘనంగా సన్మానించి సర్టిఫికెట్ మరియు జ్ఞాపిక అందజేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణ ఉపాధ్యాయ సిబ్బంది స్వప్న, హన్మాండ్లు, వెంకటలక్ష్మి,శ్రీధర్, జయశ్రీ, స్వరూపారాణి అభినందనలు తెలియజేశారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**నిజంసాగర్ సెప్టెంబర్ 6 ( జనంసాక్షి)**నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే. మల్లికార్జున్ పెద్దమ్మ ఏలే భూమమ్మ గత మూడు రోజుల కిందట మృతి చెందారు. విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు శనివారంనాడు ఏలే కుటుంబాన్ని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మల్లికార్జున్ సోదరుడు శ్రీకాంత్ ను పరామర్శించి ధైర్యాన్ని అందించారు. ఆయన వెంట పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## కొబ్బరికాయ కొట్టి వినాయక శోభాయాత్రను ప్రారంభించిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 (జనం సాక్షి)**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం రాత్రి కామారెడ్డి పట్టణంలోని ధర్మశాల వద్ద కొబ్బరికాయ కొట్టి వినాయక శోభయాత్రను ప్రారంభించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన డ్రోన్ సేవలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వినాయక నిమజ్జనం కోసం టేక్రియల్ చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు చేసిందని ప్రభుత్వ అధికారులు మరియు పోలీసుల సూచనలను పాటిస్తూ వినాయక నిమజ్జనం ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ముఖ్యంగా శోభయాత్ర సందర్భంగా చిన్నపిల్లలు మహిళలు మరింత జాగ్రత్తగా ఉండాలని నిమజ్జనం జరిగే చెరువు వద్ద పోలీస్ అధికారుల సూచనలు మేరకు మాత్రమే నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని ఏ అవసరమైన నిమజ్జనం ప్రాంతంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో అధికారులు సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

## కుక్కల గండి తండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి 4.57 కోట్ల నిధులు మంజూరు

**రుద్రంగి సెప్టెంబర్ 6 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల రుద్రంగి మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి రోడ్డుపై నుండి కుక్కల గండి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 4 కోట్లు 57 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధుల మంజూరుతో కుక్కల గండి తండా ప్రజలు, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఏర్పాటు వల్ల తండాకు వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగిపోనున్నట్లు, గ్రామ అభివృద్ధికి ఇది ఎంతో సహాయపడనుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తండాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి తండాకు బీటీ రోడ్లు ఏర్పాటు చేయాలని తమ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.బిటి రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, విప్ ఆది శ్రీనివాస్ లకు తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం..

అని ప్రశ్నించారు. ప్లాంట్ ప్రారంభం నుండి అమోనియా లీకేజీతో స్థానిక గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనలతో ఇబ్బందులు పడుతున్నారని, గత 25 రోజులుగా మరమ్మతులు చేపడుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే వెంటనే అక్కడికి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చి మరమ్మతులు తొందరగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు. అభివృద్ధి అంటే కూల కొట్టడం కాదన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు సాగునీరు అందిస్తామని, పింఛన్లు పెంచి ఇస్తామని, మహిళలకు 2500 ఇస్తామని చెప్పి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. రామగుండం కార్పొరేషన్ కమిషనర్ ఇటీవల అనధికార ఫ్లెక్సీలను పెట్టవద్దని ప్రకటన విడుదల చేశారని, కానీ గణేష్ నిమజ్జనం సమయంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలు పెట్టడం వెనక అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్ష పార్టీల నాయకులకు మాత్రమే వర్తిస్తుందా.. అధికార పార్టీ నాయకులకు వర్తించదా.. అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే పరిపాలన చేస్తున్నాడా.. లేక పబ్లిసిటీనా.. ఇలాంటి దూరని మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ నిర్వహించేందుకు వెనుకాడుతుందని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రైతులు బోండా పెట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను– జహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, మడిశెట్టి రవీందర్, కొండ సురేష్, అనుముల కళావతి, పరుశ స్వాతి, పొన్నం రాజన్న,బొట్ల పోషం, అల్లి గణేష్, కదమండ్ల శ్రీహరి, పొన్నం రాజయ్య, నడిపల్లి సాయి, ఉదయ్, ఎండీ. అతరుద్దీన్, దువసి కార్తీక్, ప్రదీప్, గౌరై నర్సింగ్, గౌరై శంకర్, యువరాజ్ నేత, శ్రీకర్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమం ప్రారంభించిన బిఎన్ రావు

### బి.ఎన్. రావు ఫౌండేషన్ చైర్మన్ డా. బి.నరేందర్ రావు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా డా.బి.ఎన్.రావు హెల్త్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం సిరిసిల్ల పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.ఎన్. రావు ఫౌండేషన్ చైర్మన్ డా. బి.నరేందర్ రావు మాట్లాడుతూ... పలువురు నిరుపేద 20 మంది మహిళల లను ఎంపిక చేశామని, వీరికి నెల రోజుల పాటు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ శిక్షణ ప్రోగ్రాం ప్రారంభ వేడుకలో ఫౌండేషన్ చైర్మన్ డా. బి.ఎన్. రావు, సెక్రటరీ ఝాన్సీ, డాక్టర్ శ్రీదేవి, గంగ, నాక్ అసిస్టెంట్ డైరెక్టర్, జి.రమేష్ , నాక్ సిబ్బంది పాల్గొన్నారు. ట్రైనింగ్ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రామాణిక శిక్షణా సర్టిఫికేట్ లు పంపిణీ చేయబడ తాయని, ఈ కార్యక్రమం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, మహిళా శక్తి ని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ఫౌండేషన్ ముందుకు సాగుతుందని డా.బి.ఎన్. రావు తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించ నున్నామని ఫౌండేషన్ చైర్మన్ డా. బి.ఎన్. రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.రాంకిరణ్ పొలస, నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్ , ప్రకాష్ , దేవేంద్ర ట్రైనర్ పాల్గొన్నారు.

# జీఎస్టీ పై మోడీ ప్రభుత్వం తీసుకున్నది సంచలన నిర్ణయం

### దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 06 (జనంసాక్షి):** భారత ప్రభుత్వం సెప్టెంబర్ 2025లో ప్రకటించనున్న గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ (జిఎస్టి) రేట్ల తగ్గింపులు దేశ ఆర్థిక విధానానికి, వినియోగదారుల ఖర్చులలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. శనివారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అని తెలిపారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడుఅంచెల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జిఎస్టి వర్తించేలా మార్పులు చేపట్టి, ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిర్ణయం వల్ల భారతీయ ప్రజలందరికీ, వినియోగదారులకు, వ్యాపారాలకు నేరుగా ప్రయోజనం చేకూర్చనుందన్నారు. ప్రధానంగా గతంలో అత్యధికంగా ఉన్న 28 శాతం శ్లాబును పూర్తిగా తొలగించారని, పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, బీడీలు, లగ్జరీ వస్తువులు , జూదం వంటి కొన్ని వస్తువులకు మాత్రమే 40 శాతం జీఎస్టి వర్తించనుందని తెలిపారు. గృహోపకరణాలు వంటి వాటిపై జీఎస్టీ 12 శాతం,18 శాతం నుండి కేవలం 5 శాతం కి తగ్గిందన్నారు. టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్ల వంటి ఉపకరణాలపై గతంలో ఉన్న 28 శాతం జీఎస్టీ ఇప్పుడు 18 శాతం కి తగ్గిందని, దీంతో ఈ వస్తువులు గణనీయంగా చౌకగా లభించనున్నాయన్నారు. హెల్త్ సెక్టార్ లో ప్రజలకు ఊరట నిచ్చే విధంగా మార్పులు జరిగాయని, మెడిసిన్స్ ఇకపై చౌకగా లభించనున్నాయని, జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు జీఎస్టీ నుంచి మినహాయింపు లభించడం గొప్ప విషయమన్నారు. ఈ రేట్ల తగ్గింపుల వల్ల కేంద్ర ప్రభుత్వం ఏటా వేల కోట్ల ఆదాయం కోల్పోతున్న ప్రజల మేలు , సంక్షేమం కోసం మాత్రమే మోడీ ప్రభుత్వం ఆలోచన చేసి జిఎస్టిలో పెనుమార్పులు చేపట్టిందన్నారు. రాబోయే కొన్ని నెలల్లో ఈ సాహసోపేతమైన సంస్కరణలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో ప్రపంచ దేశాలకు అర్థమవుతుందన్నారు. జీఎస్టీ పై సంచలన నిర్ణయం తీసుకొని , ప్రజలకు వినియోగదారులకు పన్ను భారాన్ని తగ్గించిన ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## రాజన్న ఆలయంలో నూతన ఈవోకు ఉద్యోగుల ఘన సన్మానం



**వేములవాడ, సెప్టెంబర్ 6 (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కొత్త ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో)గా శ్రీమతి రమాదేవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆమెకు ఘన సన్మానం చేశారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొని నూతన ఈవోకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఈవో రమాదేవి హామీ ఇచ్చారు.

# ముగిసిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు..

### ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..




**గోదావరిఖని, జనంసాక్షి :** మీకు నేనున్నాను..యూనివర్సిటీ పీ జీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మెగా స్పెషల్ క్యాంప్ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ లో ఠాకూర్ ఈ ముగింపు సమావేశానికి శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, యూనివర్సిటీ పీ జీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ.మనోహర్ అధ్యక్షత వహించారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు చాలా అంకితభావంతో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంలో పాల్గొని క్యాంపస్ మొత్తాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేసినందుకు వాలంటీర్లు ను అభినందించారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవతో పీజీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ఎంపీప కోర్సు ని ప్రారంభిస్తున్న%శీ%దు ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఇతర ప్రొఫెషనల్ కోర్సులు కూడా శాంక్షన్ చెయ్యమని వైస్ ఛాన్సలర్ ని కోరామన్నారు. భవిష్యత్ లో యూనివర్సిటీ పీ జీ కళాశాల ఏ ఐ సి టి అక్రిడిటేషన్ కి వెళ్ళనుందన్నారు. నేటి సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం ఎమ్మెల్యే గౌరవ శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ – విద్యార్థులకు, రామగుండం, గోదావరిఖని ప్రజలకు నేనున్నాను..అని భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఈ దేశ భవిష్యత్తుకు దిక్సూచి లాంటి వారన్నారు. యువత మంచిగా చదువుకొని రాజకీయాల్లోకి వచ్చి ఈ దేశ బంగారు భవిష్యత్ లో పాలుపంచుకోవాలన్నారు. ఉక్కు మహిళ, భారత రత్న, భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రామగుండాన్ని భారత దేశ మాంచెస్టర్‌లి అని కొనియాడిన మాటల్ని గుర్తు చేశారు. సింగరేణి సిరులగని అన్నారు. ఎన్ టి పి సి వెలుగులు భవిష్యత్ కు దారిచూపిస్తున్నాయి అన్నారు. మనకు కావలసినంత భూమి అందుబాటులో ఉందన్నారు. మౌలిక వసతులు మెండుగా ఉన్నాయి అన్నారు. మ్యాన్ పవర్ సమృద్ధిగా ఉంది అన్నారు. కాబట్టి రామగుండానికి తిరిగి పూర్వ వైభవం తీసుకు రావడంలో భాగంగా రామగుండం – గోదావరిఖని లో ప్రస్తుతం రోడ్ల విస్తరణ పనులు జోరుగా సాగుతున్నాయని, మెడికల్ కాలేజీ ఉందని దానికి తోడుగా రానున్న రోజుల్లో గుండె సంబంధ వ్యాధుల వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా మన రామగుండం లోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. విద్యార్థుల కోసం ఒక పాలిటెక్నిక్ కాలేజీ, ఒక ఇంజనీరింగ్ కాలేజీ కూడా మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి గారు అభయమిచ్చారన్నారు. అంతర్గావ్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూల్ మరియు కాలేజీ నిర్మాణం కాబోతుంది అన్నారు. పీ జీ కళాశాల ఆవరణ ను అందంగా తీర్చి దిద్దుతున్నారు. ప్లే గ్రౌండ్ అందుబాటులోకి తీసుకొచ్చి రామగుండంను స్పోర్ట్స్ హబ్ గా తయారు చేస్తామన్నారు. పీ జీ విద్యార్థుల కోసం వసతి గృహ నిర్మాణం కూడా చేపడతామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, అడ్వకేట్ ప్రకాశ్ తో పాటు ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఏ సాంబశివ రావు, ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ డా ప్రసాద్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం నరేష్, డాక్టర్ డి కిరణ్మయి, శంకర్ పటేల్ ఇతర అధ్యాపక మిత్రులు, ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. సభకు నోడల్ ఆఫీసర్ డా ప్రసాద్ బాబు స్వాగతం పలికి చివరిలో వందన సమర్పణ చేశారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు



❑కన్నుల పండువగా గణేష్ నిమజ్జనోత్సవం

❑భక్తి భావంతో పులకరించిన జిల్లా

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** పదకొండు రోజుల పాటు ఘన పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి పయనమయ్యాడు. గణనాథుడికి ఘనమైన స్వాగతం చెప్పేందుకు అలలు ఉవ్విళ్లూరుతున్నాయి. నగరంలో కొన్ని దశాబ్దాల క్రితమే మొదలైన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంచెలంచెలుగా మహానగరమంతా విస్తరించుకున్నాయి. నగరమంతటా వందల విగ్రహాలను ప్రతిష్టించారు. ఇష్టదైవాన్ని ఆనందోత్సాహాలతో కొలిచి మొక్కారు. జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమైన లంబోదరుడి నిమజ్జన శోభాయాత్రతో భక్తజన సాగరం కనువిందు చేసింది. భక్తుల తన్మయత్వం, యువత ఉత్సాహం, చిన్నారుల కేరింతలు, జిల్లా వాసుల జయ జయధ్వానాలతో గణేష్ నిమజ్జనోత్సవం బుధవారం జిల్లా వ్యాప్తంగా కన్నుల పండువగా జరిగింది. నవరాత్రుల పాటు పూజలందుకున్న గణనాథుడిని నృత్యా లు, కోలాటాల మధ్య ఊరేగింపుతో నిమజ్జనా నికి తరలించారు. బ్యాండు మేళాలు, భాజా భజంత్రీలు, సంప్రదాయ నృత్యాలు వెరసి ఉండ్రాలయ్యను తల్లి గంగమ్మ ఒడికి సాగ నంపాయి. గణపతి బొప్పా మోరియా ఆదా లడ్డూ చోరియా అంటూ భక్తులు హోరెత్తిన నినాదాలతో గణపయ్యకు ఘనమైన వీడ్కోలు పలికారు. అలాగే నగరంలో డెబ్బై ఏళ్లుగా సార్వజనిక్ ఆద్వర్యంలో గణేష్ రథ యాత్ర స్థానిక దుబ్బా నుంచి ఘనంగా ప్రారంభమైంది. ఈ శోభాయాత్ర ను స్థానిక అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సార్వజనిక్ గణేష్ మండలి అధ్యక్షుడు బంటు గణేష్ జెండా ఊపి దంతో రథం ప్రారంభించడంతో ముందుకు కదిలింది. ఈ శోభాయాత్ర లో ఎడ్ల జోడ్లతో ముందుకు నడవడం ఆనవాయితీగా వస్తుంది.

ఈ రథ యాత్రను తిలకించడానికి వేలాది మంది భక్తజనం తరలివచ్చారు. దీంతో ఈ శోభాయాత్ర కనులపడగగా మారింది. గతంలో ఊరేగింపు ఎడ్లపై జరిగినప్పుడు 45 జతల ఎడ్లు ఉండేవని కానీ కాలక్రమేనా వ్యవసాయంలో ఎడ్ల బండ్ల కనుమరుగు అయిపోవడంతో దశాబ్ద కాలంగా రథం లాగడానికి ఎడ్లను సమకూర్చడం కష్ట తరం అయింది. కానీ ఆనవాయితీగా కొనసాగించాలనే పట్టుదలతో వివిధ ప్రాంతాల నుంచి 10 నుంచి 15 ఎడ్ల జతల ఎడ్లను అద్దెకు తెప్పిస్తున్నారు. సంప్రదాయ నృత్యాలు వెరసి ఉండ్రాలయ్యను తల్లి గంగమ్మ ఒడికి సాగ నంపాయి. 4 ఫీట్ల లోపు గల విగ్రహ ప్రతిమలు నగరంలోని వినాయక బావిలో నిమజ్జనం చేశారు. అంతకు మించిన విగ్రహాలను నందిపేట్ లోని ఉమ్మెడ, బాసర్,వివిధ చెరువులలో నిమజ్జనం కోలాహలంగా చేశారు. ఈ నిమజ్జన సందర్భంగా గణపతి బొప్పా మోరియా ... ఆదా లడ్డూ చోరియా అంటూ భక్తులు హోరె త్తిన నినాదాలతో గణపయ్యకు ఘనమైన వీడ్కోలు పలికారు. నిమజ్జనోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ దీపాల ఏర్పాటు, రెండు భారీ క్రేన్లు, గజ ఈతగాళ్లను ప్రత్యేకంగా ఏర్పా టు చేశారు. జిల్లా లోని మండలాల గణనా థులను ఆయా ప్రాంతాల సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.

# సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** పెద్దపల్లి అమర్ నగర్ చౌరస్తా వద్ద గల స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణా రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్దపల్లి సిరి ఫంక్షన్ హాల్లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి, ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావును ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచి పెద్దపల్లి లో నివాసం ఉంటున్న 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించారు. ఈ సమావేశంలో డీసీఈబీ సెక్రటరీ వాలుక హనుమంతు, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్, గవర్నమెంట్ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమీషనర్ రాంరెడ్డి, సీనియర్ హెడ్ మాస్టర్ చాట్ల ఆగయ్య, పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ వేగోళం సత్య నారాయణ, ట్రెజరర్ కర్రే ప్రవీణ్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, రామస్వామి,కార్యవర్గ సభ్యులు కిషన్ రెడ్డి,సంపత్ రెడ్డి, కనకయ్య, ఫణిందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రధానో పాధ్యాయులు, రెసిడెన్షియల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా పూర్తి చేయాలి

## విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ పరిధిలో ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు పదోన్నతుల కారణం గా హైస్కూల్ కు వెళ్లిన నేపథ్యంలో ఏర్పడిన ఖాళీలను ఆ మండల, పక్క మండలం పరిధిలో అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులచే పారదర్శకంగా సర్దుబాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం షేక్ , ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లేశం గౌడ్ మరియు మండల విద్యాశాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన కలెక్టర్



పర్యవేక్షించారు. వినాయకులను నిమజ్జనం చేసిన ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు, నందిపేట మండలం ఉమ్మెడ, నవీపేట్ మండలం యంచ గోదావరి బ్రిడ్జి తదితర ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి, వినాయక విగ్రహాల నిమజ్జనం తీరుతెన్నులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఏ చిన్న ప్రమాదానికి సైతం ఆస్కారం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. విగ్రహాల నిమజ్జనం పూర్తి అయ్యేంత వరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాలలో ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్లు, బోట్లు, మెడికల్ టీంలు, క్రేన్ సదుపాయాలు, లైటింగ్, అంబులెన్స్ తదితర వసతులను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన విధులను పక్కాగా నిర్వహిస్తూ, నిమజనోత్సవం ప్రశాంతంగా ముగిసేలా చూడాలని అధికారులకు హితవు పలికారు. కాగా, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో సార్వజనిక్ గణేష్ మండలి వద్ద ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, నుడా ఛైర్మన్ కేశ వేణు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి మందిరంలో ప్రత్యేక పూజలు చేసి, మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర రథం వద్ద టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు, కలెక్టర్, సీ.పీ లకు స్వాగతం పలికారు. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు సైతం కలెక్టర్ తో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సార్వజనిక్ గణేష్ మండలి సభ్యులు జెండా ఊపి శోభాయాత్ర రథాన్ని ప్రారంభించారు. అందంగా అలంకరించిన సార్వజనిక్ గణేష్ మండలి శోభాయాత్ర రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విఘ్నేశ్వరుని కృపతో తెలంగాణ రాష్ట్రం, నిజామాబాద్ జిల్లా అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆకాంక్షించారు. కాగా, గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఆనందోత్సాహాల నడుమ, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. భారీ విగ్రహాలను గోదావరి నదిలో నిమజ్జనం చేసే యంచ, ఉమ్మెడతో పాటు అన్ని మండల కేంద్రాలలో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. నిమజ్జోనోత్సవం సాఫీగా సాగేలా పర్యవేక్షించేందుకు సెక్టోరల్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన ప్రదేశాల వద్ద ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, సరిపడా సంఖ్యలో క్రేన్లు, ఎస్ డీ ఆర్ ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేస్తున్నాయని, బారికేడ్లు, విద్యుత్ దీపాలు వంటి వసతులు నెలకొల్పామన్నారు. నిమజ్జన శోభాయాత్రను కలెక్టరేట్ తో పాటు సీ.పీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కాగా, శోభాయాత్ర సందర్భంగా సుమారు రెండు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పక్కా గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి చేస్తా..!

**అద్దె భవనంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ గ్రంథాలయాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్**

మంథని, (జనంసాక్షి) :
రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో కమాన్ పూర్ మండల కేంద్రంలో పక్క గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్. ఎస్. అన్వర్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో అద్దె భవనంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ గ్రంథాలయాన్ని ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకురాలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ, ఇనగంటి రామారావు, కిషన్ రెడ్డి, అంబీరు శ్రీనివాస్, అబ్దుల్ రఫీక్, దాసరి గట్టయ్య, ఎండి.ముస్తాక్, సయ్యద్ ఇక్బాల్, శవ శంకర్, ఇనగంటి ప్రభాకర్ రావు, మల్యాల మహేష్, నవునూరి నర్సాగౌడ్, చాట్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోతారం లొంక రామన్న తండాకు బీటీ రోడ్డుకి 5.30 కోట్ల నిధులు మంజూరు

కథలాపూర్, సెప్టెంబర్ 6(జనంసాక్షి):
వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండలం కలికోట రోడ్డు నుండి పోతారం లొంక రామన్న తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్లు 30 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధుల మంజూరుతో తండా ప్రజలు, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఏర్పాటు వల్ల తండాకు వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగిపోనున్నట్లు, గ్రామ అభివృద్ధికి ఇది ఎంతో సహాయపడనుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తండాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి తండాకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని తమ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, విప్ ఆది శ్రీనివాస్ లకు తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## గణనాథుడికి ఘనంగా వీడ్కోలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :
కమాన్‌పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో పదవ వార్డు లో గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడికి శుక్రవారం వార్డు ప్రజలు , విగ్రహ దాత సీట్ల కుమార్ వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వేలం పాట పాడిన తర్వాత బొజ్జ గణపయ్యకు గణపతి బొప్పా మోరియా అంటూ,మహిళలు ,చిన్నారులు, కమిటీ సభ్యులు ఆటపాటలతో,డప్పు చప్పుళ్ల మధ్య గణనాథుడిని ఘనంగా వీడ్కోలు పలికారు.



# మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

**ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్**



మంథని, (జనంసాక్షి) :
మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్ పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అన్వర్ మాట్లాడుతూ.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మహిళలను చిన్న చూపు చూసిందని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్ తో పాటు మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడం కోసం పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను ఇవ్వడం, ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలను సైతం అప్పగించడం జరిగిందన్నారు. అందిస్తున్నదని ఈ కార్యక్రమం లో గ్రామ స్వరాజ్య సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ధనలక్ష్మి, మండల కోఆర్డినేటర్ కుమ్మరి సవిత, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, మండల తాసిల్దార్ వాసంతి, ఎంపీడీవో లలిత, కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ, ఇనగంటి రామారావు, కిషన్ రెడ్డి, అంబీర్ శ్రీనివాస్, ఎండి.ముస్తాక్, సయ్యద్ ఇక్బాల్, ప్రభాకర్ రావు, మల్యాల మహేష్, చాట్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా అనంతపద్మనాభ స్వామి వ్రతం

వేములవాడ గ్రామీణ సెప్టెంబర్ 6 (జనంసాక్షి):
వేములవాడ గ్రామీణ మండలం లింగంపల్లి గ్రామంలో శనివారం అనంత పద్మనాభ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు, వెండి తాంబూలాలు, బంగారు నామాలు, పసుపు, కుంకుమ సమర్పించారు. పూజలో పాల్గొన్న దంపతులు అనంత కోటి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి భక్తులు, దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన తిమ్మాజీ వాడి పాఠశాల ఉపాధ్యాయుడు

సదాశివ నగర్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి)



కామారెడ్డి జిల్లా లోని సదాశివనగర్ మండలంలోని తిమ్మాజివాడి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న ఏనుగు సాయి రెడ్డి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు సార్ , మండల విద్యాశాఖ అధికారి శ్రీ యోసెఫ్ సార్ , కల్వరాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి సార్, సంఘాల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు. ఈ మేరకు సోమవారం గౌరవ ప్రజాప్రతినిధులు మరియు గౌరవ కలెక్టర్ చేత అవార్డును అందుకోనున్నారు.

## ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీలతో సమావేశం

సదాశివ నగర్ సెప్టెంబర్ 6 (జనంసాక్షి)



పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ ముసాయిదా జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించడం జరిగింది. .సోమవారం సెప్టెంబర్8 రోజున రాజకీయ పార్టీల నాయకుల తో సమావేశం కలదు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఎనిమిదో తేదీ లోపల తెలుపగలరు.



## భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో డీటీకి వినతి పత్రం..

**త్వరగా సోయాబీన్ కొనుగోలు చేయాలి: బస్వరాజ్ దేశాయ్**

పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 06 (జనంసాక్షి):
సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని భారతీయ కిసాన్ సంఘం మండల అధ్యక్షుడు బస్వరాజ్ దేశాయ్ డిమాండ్ చేశారు. శనివారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసిల్దార్ రవికాంత్ కు భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సెప్టెంబర్ చివరి వారం వరకు కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జైత్రం, కార్యదర్శి రాజు యాదవ్, సహాయ కార్యదర్శి మల్లికార్జున్ యాదవ్, డివిజన్ సభ్యులు సంజీవరెడ్డి, నరేందర్, దేవిసింగ్, గ్రామ అధ్యక్షులు కుమార్ సింగ్, అంజయ్య, పెంటయ్య యాదవ్, అవినాష్ గౌడ్, హనుమాన్లు, గోపాల్ సింగ్, శివరాం, సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఎస్‌జిఎఫ్ఐ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు పంపిణీ

**గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్**

పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :




పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాల లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ )మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసి , క్రీడాకారులు ఆటల వలన ఉన్నత స్థాయికి చేరుకుంటారని ,చదువుతో పాటు ఆటల లో ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యమని వివరించారు. క్రీడాకారులు ఎ.సింధు 100 మీ,200 మీ రన్నింగ్ లో బంగారు పతకం ,బి.అక్షిత 400 మీ బంగారు పతకం, కె.శ్రీనాథ్ 200మీ బంగారు పతకం, ఎ.లాస్యప్రియ షాట్ పుట్ లో కాంస్య పతకం, వరసిద్ధు షాట్ పుట్ లో కాంస్య పతకం గెలుపొందారు. క్రీడాకారులు ఈ నెల జరిగే 9,10,11 వ తేదీలలో జోనల్ స్థాయిలో క్రీడలలో పాల్గొంటారు. విద్యార్థుల ఎంపిక పట్ల గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి , ప్రిన్సిపాల్ విజయ్,వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక,వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్ ,బి.మంజుల మరియు పాఠశాల సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

## గణేశుని దయవల్ల పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** పురపాలక సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ గుండమ్మ చెరువు)పైన జరుగుతున్నటు వంటి గణనాధుల నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మరియు సిబ్బంది వేద పండితులచే మంత్రోత్సవలతోపూర్ణకుంభ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే విజయ రమణారావు గణనాధునికి మొదటి పూజ అనంతరం నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిది రోజులగా దీప,ధూప,నైవేద్యాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలందుకొని నేడు గంగమ్మ ఒడికి చేరుతున్న సందర్భంగా ప్రజలందరినీ సుఖసంతోషాలతో పాడి పంటలతో చల్లగా చూడాలని ఆ గణనాథుని వేడుకున్నారు అలాగే చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సాయంత్రం కాలం వేల ఆహ్లాదకరమైన వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేసుకోవాలని అలాగే మున్సిపల్ మరియు పోలీస్ సిబ్బందికి సహకరించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పై మున్సిపల్ వారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కి వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎం ఏ ఈ సతీష్, ఆర్ ఓ మనోహర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,ఏసీపీ గజ్జి కృష్ణ,ఎలక్ట్రిసిటీ ఎస్సీ గంగాధర్, తాసిల్దార్ రాజయ్య,సిఐలు ప్రవీణ్ కుమార్,అనిల్ కుమార్,ఎస్ఐ లు లక్ష్మణరావు,మల్లేష్ మున్సిపల్ సిబ్బంది,మెడికల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది,ఫిషరీస్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పది

### సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏసిపి గజ్జి కృష్ణ



**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** అన్ని దానాల్లోకెల్లా రక్తదానం చాలా గొప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక యం బి గార్డెన్లో మర్కజే మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చిన గొప్ప మహనీయుడు మహమ్మద్ ప్రవక్త అని, నేటి యువత మహమ్మద్ ప్రవక్త మార్గం ఎంచుకొని సన్మార్గంలో నడచి కన్న తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది వరకు రక్తదానం చేశారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లతోపాటు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు, మౌలానా అజీముద్దీన్, మిలాద్ కమిటీ అధ్యక్షులు రఫీ ఉల్లా ఖాన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సల్లావుద్దీన్ ఖాదిరి, మాజీ కౌన్సిలర్ తబ్రేజ్ ఖాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**మానసిక వికలాంగుల కేంద్రాల్లో పండ్లు పంపిణీ :** మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని స్థానిక మర్కజే మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో మానసిక వికలాంగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక లభ్యత పై సర్వే రిపోర్ట్ సకాలంలో తయారు చేయాలి

### మైనింగ్ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** ఇసుక లభ్యత పై సర్వే రిపోర్ట్ సకాలంలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మైనింగ్ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇసుక లభ్యత సంబంధించి జిల్లా సర్వే నివేదికను రెవెన్యూ శాఖ, మైన్స్ అండ్ జియాలజి, టిజిఎండిసి, గ్రౌండ్ వాటర్, అటవీశాఖ, నీటిపారుదల శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పబ్లిక్ వర్క్ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా పరిశీలించి అక్టోబర్ 1 నాటికి ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సర్వే రిపోర్ట్ ఆధారంగా లీజులు అనుమతి ఇవ్వడం జరుగు తుందని, ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు లభిస్తా యని, నిబంధనల ప్రకారం సర్వే రిపోర్ట్ కట్టుదిట్టంగా తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ తమకు సంబంధిం చిన నివేదికలను సెప్టెంబర్ 15 లోపు అందజేయాలని తద్వారా తుది నివేదిక అక్టోబర్ 1 నాటికి సిద్ధం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఏడి మైన్స్ శ్రీనివాస్, లావణ్య, శివయ్య, శ్రీనివాస్, బావ్ సింగ్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ చివరి నాటికి 500 ఎకరాల్లో

# ఆయిల్ ఫామ్ సాగు పూర్తి కావాలి

- ఆయిల్ ఫామ్ లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట సాగు తదితర అంశాల పై సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** సెప్టెంబర్ చివరి నాటికి 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు పూర్తి కావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగు, పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు మనం 350 ఎకరాల లక్ష్యం మాత్రమే పూర్తి చేశా అన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో కనీసం 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరిగేలా చూడాలని అన్నారు 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కల తో పాటు, డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు జ్యోతి మహేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలి

### వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 06(జనంసాక్షి) :** వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శనివారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలో దెబ్బ తిన్న రోడ్లు, అంగన్వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, త్రాగు నీటి పైప్ లైన్, పి.హెచ్.సి, ప్రభుత్వ పాఠశాలలు, విద్యుత్ తీగలు స్తంభాలు మొదలగు మౌలిక వసతుల మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ప్రజలకు ఎక్కడ అసౌకర్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, మన జిల్లాకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోమవారం నాటికి వరద ప్రభావిత ప్రాంతాల మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. వరద ప్రాంతాల్లో చేపట్టే పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పాస్ చేయాలని కలెక్టర్ కోశాధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.పి.ఓ వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, డీఈవో మాధవి, జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి వాణి శ్రీ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.